వేగుచుక్క






# ఘనంగా "నలంద" 22వ వార్షికోత్సవ సంబరాలు.

ఆటపాటలతో అలరించిన విద్యార్థులు.

పాల్గొన్న జబర్దస్త్ టీం సభ్యులు.

ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు ఎదగాలి.

ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, ఎంఇఓ పింజా రాజ గంగారం, అతిథులు.

కార్పొరేట్ కు ధీటుగా విద్యా బోధన.

నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్.









## నాణ్యమైన విద్యా అందించడమే లక్ష్యం: యాజమాన్యం.

నలంద పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్ లు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యా అందించడమే తమ లక్ష్యం అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తమ పాఠశాలలో జాతీయ స్థాయి విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టిని పెట్టీ ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని అన్నారు. తమను 22 ఏళ్లుగా ఆదరిస్తున్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.










## అలరించిన "సాంస్కృతిక" కార్యక్రమాలు.

సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దశావతారాలు దేవుని పట్ల ఏ విధంగా భక్తి ఉండాలో, మన భారతదేశంలోని కులవృత్తుల గురించి మరియు వినాయకుని పాటతో నాట్య ప్రదర్శన చేశారు. విద్యార్థులు చేసిన ప్రతి నాట్య ప్రదర్శనలో ఒక చక్కటి మెసేజ్ సమాజానికి ఇవ్వడం జరిగింది. అలాగే విద్యార్థులు వారి యొక్క నృత్య ప్రదర్శనతో అందర్నీ ఆకట్టుకున్నారు. జబర్దస్త్ టీం వారు వారి యొక్క స్కిట్ తో తల్లిదండ్రులని ఆకట్టుకున్నారు. మరియు విద్యార్థులు స్కూల్ యొక్క అకాడమిక్స్ ని ఐఐటి, ఒలంపియాడ్ తరగతులు నిర్వహించడం కాంపిటేటివ్ పరీక్షలు నిర్వహణ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు, అబాకస్, ఇంగ్లీష్ ల్యాబ్, చేతి వ్రాత మెరుగుపరచడానికి లుసిద చేతివ్రత శిక్షణ, మరియు వారు ప్రతి రోజు నిర్వహించే అకాడమిక్స్ గురించి విద్యార్థులందరూ ఇంగ్లీషులో తల్లిదండ్రులకి, ముఖ్యఅతిలకు వివరించారు. విద్యార్థుల యొక్క ఇంగ్లీష్ మాట్లాడే విధానాన్ని అందరూ మెచ్చుకున్నారు. తల్లిదండ్రుల గురుంచి విద్యార్థులందరూ చాలా చక్కగా ఇంగ్లీషులో వివరించారు. విచ్చేసిన తల్లిదండ్రులు, ముఖ్య అతిథులు వారు విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడిన స్లాంగ్ ని మెచ్చుకోవడం జరిగింది. వార్షికోత్సవ సంబరాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని వార్షికోత్సవ సంబరాలను విజయవంతం చేశారు.



**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద హై స్కూల్ 22వ వార్షికోత్సవం సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో అలరించారు. జబర్దస్త్ టీం సభ్యులు వార్షికోత్సవ సంబరాలకు మరింత ఉత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గొనె లహరి, ఎంఇఓ పింజా రాజ గంగారం, కౌన్సిలర్ లు రవి గౌడ్, పోచంపల్లి శ్రీనివాస్, డిచ్పల్లి శారద, సృజన్, ఈ అభ్యస్ ఐఐటి ఒలంపియాడ్ అకాడమీ తెలంగాణ సీఈఓ మణికంఠ పాల్గొన్నారు. వీరితోపాటు జబర్దస్త్ ఫేమ్ సద్దాం హుస్సేన్, పటాస్ భాస్కర్, జబర్దస్త్ పులి, పటాస్ ఫ్రేమ్ యాంకర్ లిఖిత, ఆర్మూర్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రేరణగా ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.














